# అల్లరి

ALLARI



## చెప్పుకోండి



- నన్ను అందరూ తినడానికే కొంటారు. కానీ, నన్ను మాత్రం ఎవరూ తినరు?

  **- పళ్లెం**

- నా ఒంటి నిండా పండ్లే! కానీ, నేను దేనినీ నమలలేను?

  **- దువ్వెన**

## అమర్చండి



**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

C U A T R N R

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

## తమాషా ప్రశ్నలు

- కాళ్లు ఉండీ కదలలేనిది?

  **- కుర్చీ**

- కండ్లు ఉండీ చూడలేనిది?

  **- కొబ్బరికాయ**

## రంగులేయండి

**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**





# మేక గడ్డం

**ఎన్కట** ఒక ఊళ్లె ఒక మౌల్వీ సాబ్ ఉంటుండె. ఆయినె దినాం.. ఊరోళ్లందరికీ పాపపుణ్యాల గురించి, మంచిచెడ్డల గురించి జెప్పెటోడు. దినాం మాపటీలి గాంగనే.. అందరూ ఊరి పీర్ల కొట్టంకాడ జమైతుండె! మౌల్వీ సాబ్ జెబుతుండె. ఒక దినం ఈనె జెపుతుంటె.. ఎన్క గూసున్న ఒకాయినె ఎక్కెక్కి ఏడ్వబట్టిండు. శెప్పుడు ఆపిన మౌల్వీ, ఆయనెను దగ్గరికి విల్సుకొని.. ''నువ్వు జేశిన పాపాలు యాదికొచ్చి ఏడుత్తున్నవా మియా! ఏంగాదు.. ఇయ్యాల్లకెల్లి మంచి పనులు జేయి. దానాలు జేయి! అన్నీ మాఫయితయి!'' అంట అన్నడు. దానికాయినె.. ''అయ్యో! పాపంగీపం ఏదీలేదు సాబ్! నిన్ను సూత్తాంటె.. యాడాది కింద దెంకపోయిన నా మేకపోతు యాదికచ్చింది. దానిగ్గూడ నీ గడ్డం లెక్కనే.. అవ్వల్ గడ్డం ఉంటుండె. నీ గడ్డం సూడంగనే.. అది యాదికచ్చి ఏడుపచ్చింది'' అంట కండ్లు దుడుసుకుంట జెప్పిండు. ఇన్నోల్లందరూ ఇయ్యరమయ్యర నవ్వుకుంట ఇంటిబాట వట్టిండ్లు.

**పంజాబీ కథ**



పత్తిపాక మోహన్

## పద్యం - భావం

**నిండు నదులు పాఱు నిల్చి గంభీరమై**
**వెఱ్ఱివాగు పాఱు వేగబొర్లి**
**అల్పుడాడు రీతి నధికుండు నాడునా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** గొప్ప నదులు నిదానంగానూ, గంభీరంగానూ ప్రవహిస్తాయి. కానీ, చిన్న చిన్న వాగులు మాత్రం.. అతివేగంగా గట్లుదాటి, పొంగి ప్రవహిస్తుంటాయి. అలాగే, యోగ్యులు నిదానంగా, గంభీరంగా మాట్లాడుతారు. నీచులు నిత్యం వాగుతూనే ఉంటారు.

## మీకు తెలుసా?



సినిమా బాగా ఆడితే.. 'హిట్' అనీ, ఇంకా బాగా ఆడితే.. 'బ్లాక్ బస్టర్' అనీ అంటారు. కానీ, ఈ పదాలు యుద్ధానికి చెందినవి. ఏదైనా ఓ ప్రాంతం మీద సైనికుల మెరుపుదాడిని 'హిట్' అని అనేవారు. అలాగే, ఆకాశం నుంచి ఓ ప్రాంతం మీద బాంబులు వేయడానికి 'బ్లాక్ బస్టర్' అనే పదాన్ని వాడేవారు. అయితే, 1940ల తర్వాత ఈ మాటలు సినిమాల్లోకి వచ్చాయి.

## మంచిమాట

ఏ కారణం లేకుండా ఇతరులు నిన్ను విమర్శిస్తున్నారంటే.. నువ్వు చేస్తున్న పనిలో విజయం పొందబోతున్నావన్న మాటే! అకారణంగా ఎదురయ్యే విమర్శ.. విజయానికి నాంది.